నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 04 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

### విచారణ జరిపి
# చట్టపరంగా న్యాయం చేస్తాం

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలులోని కొత్తపేటలో టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మిగతా 2లో



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

- ఊరూరా గొలుసు దుకాణాలు
- సిఎం ఆదేశాలు బేఖాతారు
- ఎమ్మిగనూరు,మంత్రాలయం ప్రాంతాలకు అంతరాష్ట్ర మద్యం
- తుంగాతీరాన వారధులే రాచమార్గాలు
- అనుమతుల వారి నుండి ఆమ్యామ్యాలు
- సమాచార సారధులను వాడుకున్న అధికారులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏర్పడ్డాక మద్యం పాలసీలో మార్పులు వచ్చాయి.. గత పాలకుల్లా ప్రభుత్వ అమ్మకాలకు స్వస్తి పలికి సెబ్ అధికారులను ఎక్స్‌జ్ అధికారులుగా మళ్లీ గుర్తింపునిచ్చారు.. అక్కడితో ఆగక మద్యం దుకాణాలకు ప్రైవేటు పరంచేశారు.. లక్కీగా దుకాణాలు దక్కించుకున్న వారు ఊరురా గొలుసు దుకాణాలకు తెరలేపారు. అధికారులు సిఎం ఆదే శాలు బేఖాతరు చెయ్యడంతో ఓ పక్క గొలుసు దుకాణాలు మరో పక్క మంత్రాలయం ,ఎమ్మిగనూరు ప్రాంతాలకు అనుసందానంగా ఉన్న తుంగభద్ర నదిపై ఉన్న రెండు వారధులు అంతరాష్ట్రమద్యం అక్రమ సరఫరాకు రాచమార్గం అయ్యాయి.. వారధులపై తరలి వస్తున్న మద్యం మంత్రాలయం, నందవరం, కోసిగి, ఎమ్మిగనూరు ప్రాంతాలకు జోరుగా చేరుకుంటుంది.. ఇటు మద్యం దుకాణదారులకు అండగా ఉంటూ బెల్టు తీయ్యరూ..అటు అంతరాష్ట్ర మద్యం సరిమద్దులు దాటకుండా ఆపరు అన్న ఆరోపణ అదికారులపై ప్రదానంగా వినిపిస్తుంది..ఇదంతా గోప్యంగా ఉండాలంటే సమాచార సారథుల పేరుతో ఆమ్యామ్యాలు ఇవ్వాలని ఓ అధికారిక శాఖ మద్యం దుకాణదారులనుండి వసూళ్ల పర్వం చేసినట్లు తెలుస్తుంది.. మిగతా 2లో

# బెల్టు తీయ్యరూ..
# అంతరాష్ట్ర మద్యం ఆపరు..!



### ఆధ్యాత్మికం ..
# ఆరోగ్య జీవితం

- నేడు సూర్య జన్మదినం
- రథసప్తమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు
- ఏడు రోజుల విశిష్టతను తెలిపే సప్త గుర్రాల రథం
- పయన దిశ మార్పు.. రాసులతో పోలిన సూర్య నమస్కారాలు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జగతికి వెలుగు పంచుతూ.. సకల జీవికి ఆరోగ్య ప్రధాత అయిన సూర్య భగవానుడి జననం.. ఆద్యాత్మికం.. ఆరోగ్య జీవితం.. పరందాముడి ఉత్తర పయనం.. మేషం నుండి మీనం వరకు ఉన్న 12 రాసుల ఏర్పాటుకు పోలిన ఆదిత్యుడి నామాలు కూడా పన్నెండు సూర్య నమస్కారాలు.. సప్త గుర్రాల స్వర్ణ రథంకు ఏడు గుర్రాలకు అనుకూలంగా వారంలో ఏడు రోజులు.. ఇలా ఎంతో విశిష్టత ఉన్న మాఘశుద్ధ సప్తమి (రథ సప్తమి)కి ఎంతో ప్రాముఖ్యత ఉంది.. మిగతా 2లో



### మనమిత్ర ద్వారా
# పౌర సేవలు అందించండి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- ప్రజా వేదికలో వినతులను స్వకరించిన కలెక్టర్ రాజకుమారి



ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

### దిష్టి బొమ్మల్లా మారిన
# నీటిగుమ్మిలు



పెద్దకడుబూరులో నిరుపయోగంగా మారిన మిని నీటి ట్యాంకు

### టౌన్ బ్యాంకు ఛైర్మన్‌గిరి పై
# ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి

- రెండవసారి వియామకం అయిన నాగులదిన్నె వాసి
- కమీషన్ ఏజెంట్‌గా మంచి గుర్తింపు
- 2016-19 మధ్య బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటుబి.వి పెట్టిన నమ్మకం
- మరోసారి నెరవేరుస్తా..ఛైర్మెన్



8లో

సూర్య

మంగళవారం | 04 ఫిబ్రవరి 2025

**CHANGE OF NAME**

I,THAGADANCHA MAHAMMED GOUSE S/o THAGADANCHA MABUSAB, R/o H.No:2-119-2, B.C. Colony, Polur (Village), Nandyal Mandal, Nandyal Dist, A.P. 518511, have by state that I have changed my name THAGADANCHA MAHAMMED GOUSE (OLD NAME) to SHAIK MAHAMMAD GOUSE (NEW NAME) and also known as SHAIK MAHAMMAD GOUSE for all purposes. for all future purposes.

### మద్యం తాగి వాహనాలు నడిపిన

## ఇద్దరికి జరిమాన

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి కోర్టు జరిమాన విధించిందని ఎస్ఐ బాలనరసింహులు సోమవారం తెలిపారు.రెండవ సారీ మద్యం తాగి పట్టుబడితే జైలు శిక్షను విధిస్తామని కోర్టు హెచ్చరించినట్లు చెప్పారు.

# ఆధ్యాత్మికం .. ఆరోగ్య జీవితం

(మొదటి పేజి తరువాయి)

మాఘమాసంలో సూర్యుడు ఉత్తర దిక్కునుండి ఉదయించి ఆరునెలల కాలం ఇలానే కొనసాగుతారు.. 12 నెలలు 12 రాసుల్లో ప్రవేశించే బానుడు.. నెలకు 30 డిగ్రీల చొప్పున విశ్వం అంతా 360 డిగ్రీలలో పయనిస్తారని గణిత శాస్త్రం లెక్కలు తెలుపుతున్నాయి.. సూర్యోదయం కంటే అంటే బ్రహ్మ మహూర్తంలో ఈ శుభదినాన స్నానం ఆచరించి సూర్య నమస్కారాలు చే పడితే ఎంతో ఆరోగ్యం ప్రసాదింపబడతాయి అనేది నమ్మకం. సూర్య కిరణాల తాకిడితో మనకు విటవిన్ డి పుష్కలంగా అభిస్తుంది అనేది వైద్య శాస్త్రంకూడా తెలుపుతుంది.. ఇంతటి ఆరోగ్య ప్రదాత.. కనిపించే దేవుళ్లు సూర్య చంద్రల్లో ఒకరు 'రవి ' దేవదేవున పూజలు ఉదయం సూర్యుడు ఉదయించక ముందే చేపడితే ఆరోగ్యం, ఐశ్వర్యంలతో పాటు రుణ విముక్తులు అవుతారని, శత్రుభాదలు తప్పుతాయని ని నమ్మకం..

**రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు.. :** నేడు రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో భక్తుల రాక పెద్దెత్తున ఉంటున్న నేపద్యంలో ఆయా ఆలయాలు ఎంతో ఘనంగా ఏర్పాట్లు చేసుకున్నారు. కలియుగ వైకుంటుడి రథచక్రాలు కదిలే వేళకు ఆలయాల్లో పూజలు చేపడతారు.. ఉదయం నుండి పూజల్లో భక్తులు పాల్గొంటారు. ఎమ్మిగనూరు పట్టణంలో వెంకటసాయి దేవాలయం ముస్తాబు అయ్యింది.. ఈ వుభదినాన నవగ్రహాలపూజలు చేపట్టడం జరుగుతుంది..

### ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణం లోని పద్మావతినగర్ లోని ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నిర్మలా దేవి ,డాక్టర్ మురళీనాథ్ రెడ్డి మరియు కవిత పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ యొక్క అక్షరాభ్యాసం కార్యక్రమం ప్రతి సంవత్సరం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతుందని తెలియజేశారు. అలాగే పాఠశాలలో పిల్లలందరూ సరస్వతీ మాతకు నమస్కరించుకొని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రీఅక్షరస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు



చిన్నారులకు అక్షరాభాస్యం చేయిస్తున్న పురోహితులు హరిస్వామి

**డోన్, మేజర్‌న్యూస్‌:** సమస్త లోకానికి జ్ఞానాన్ని ప్రసాదించే విద్యాప్రధాత వీణవాని సరస్వతీదేవి పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం శ్రీఅక్షర స్కూల్ నందు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి.రామకృష్ణ అన్నారు. అనంతరం దానాలలో కన్న విద్యాదానం గొప్పదని, విద్య విశిష్టతను ఆయన తెలియజేశారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీఅక్షరస్కూల్ డైరెక్టర్ బి.రఘురామ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అవోపా మహిళా విభాగగ్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**

ఆళ్లగడ్డ పట్టణంలోని అవోపా సేవాసదనలో ఆవోప మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 12 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. టంగుటూరు సత్యనారాయణ, సునంద దంపతులు అవోపా మహిళా విభాగ్ సేవ నిధికి అందజేసిన 50 వేల రూపాయల వడ్డీతో ఈ కార్యక్రమం నిర్వహించారు.అవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలుసుజాత మాట్లాడుతూ ఈ సంవత్సరం టంగుటూరు సత్యనారాయణ సునంద ల సహకారంతో అక్షరాభ్యాసం మొట్టమొదటిసారి చేయించడం శుభ పరిణామం అని దాతలను అభినందించారు. అనంతరం కర్నూలుకు చెందిన తొమ్మండ్రు మోహన్ రావు, కీ. శే. సుబ్బరత్నం జ్ఞాపకార్థం అవోపా విద్యానిధికి రూ. 10,116/-అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవోప అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ఆవోప మహిళా విభాగం, ఆవొపా సభ్యులు పాల్గొన్నారు.

# బెల్టు తీయ్యరూ .. అంతరాష్ట్ర మద్యం ఆపరు..!

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వం మద్యం దుకానాలకు అందిస్తున్న మధ్యం ధరలకు రెక్కలు తొడిగాయి.. పక్కనే ఉన్న మరో తెలుగు రాష్ట్రం తెలంగాణా కంటే మద్యం ధరలు అదికంగా ఉన్న నేపద్యంలో ఇక్కడ మందు దుకాణాలకు తీరం వెంట ఉన్న 100 గ్రామాలు మన రాష్ట్ర మద్యంపై ఆసక్తి చూపడంలేదు.. అంతేకాక 90 ఎంఎల్ కర్ణాటక టెట్రా మందుకు అలవాటు పడ్డ మందుబాబుల కోసం అక్రమంగా అంతరాష్ట్ర మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి.. ఇటు బెల్టు దుకాణాల నడుపుతున్న అధికార పార్టీ నాయకులే అంతరాష్ట్ర మద్యం అమ్మకాలతో వ్యాపారాన్ని మూడు పూలు ఆరుకాయలుగా మలుచుకున్నారు.. ఏ చిన్న గ్రామం వెల్లినా రెండు అంతకంటే ఎక్కువగా గొలుసు దుకాణాలు దర్శనం అందిస్తాయి అనేదానిలో అతిసయోక్తి లేదు.. అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ఉన్న మద్యం దుకాణాల నుండి నేరుగా అదికారుల ముందే మందు తరలిపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.. దీనంతటికి కారణం మందు దుకాణదారులు అందిస్తున్న ఆమ్యామ్యాలే కారణం అయ్యింటుందని వినికిడి.. ఇటీవల జనవరి, ఎమ్మిగనూరు జాతర సందర్భంగా కొందరి సమాచార సారథుల పేరుతో 15 మద్యం దుకాణాల నుండి 3 లక్షల రూపాయల మేర లెక్క వసూళ్లా అధికారులే చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఏ దుకాణం నుండి ఎంత ఇవ్వాలన్నది వ్యాపారులు చర్చించుకుంటుంటే ఆనోట ఈనోట ఇదే చర్చగా రచ్చకెక్కుతుంది.. వసూళ్ల పర్వం ఓ శాఖ అధికారులను తీవ్ర విమర్శలవైపుకు నెట్టుతున్నా తమకేమి తెలీదన్నట్లు నిమ్మకుంటున్నారు. అంటే వారికి అదేమి కొత్తకాదు అన్నట్లు వారి వ్యవహారశైలిగా ఉన్నట్లు కనిపిస్తుంది..

**తూతూ మంత్రంగా దాడులు.. కేసులు :** అంతరాష్ట్ర మద్యంపై దాడులు చేస్తున్నట్లు ఏదో నెలకో రెండు.. మూడు కేసులను చూపించుకునే చర్యలు తూతూ మంత్రంగా చేపడుతున్నారనే అధికారులపైఆరోపణలు ఉన్నాయి.. ముఖ్యమైన వారిపై కాకుండా ఏదో పొట్టకూడు అందక కాస్తా అవస్థలు పడుతున్నవారిపై అధికార జులూం చూయించి అవసరం అయితే తప్పు కేసులు బనాయిస్తున్నరన్న సమాచారం లేకపోలేదు.. మరో సంచికలో మరింత సమాచారంతో " సూర్య " మీ ముందుకు

**వివరణ కోసం అందుబాటులోకి రాని అధికారులు :** ఎమ్మిగనూరు, మంత్రాలయం ప్రాంతాల్లో అక్రమ అంతరాష్ట్ర మద్యం, బెల్టు దుకాణాల నిర్వహణపై సంబందిత శాఖ అధికారులను వివరణ కోరేందుకు మేజర్‌న్యూస్ ప్రయత్నిస్తుండగా అధికారులు అందుబాటులోకి రావడంలేదు.. చరవాణి ద్వారా కూడా వారు సంప్రదించలేకపోతున్నారు..

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్ర్యకమానికి మొత్తం 93ఫిర్యాదులు వచ్చాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని :** బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 3లక్షలు తీసుకొని బెంగళూరుకు చెందిన మనీషా జాబ్ కన్సల్టెన్సీ పేరుతో మోసం చేసిందని కర్నూలు ఎన్ఆర్‌పేటకు చెందిన సమీర్ ఫిర్యాదు చేశారు.

హైదరాబాద్‌లో గుడ్ క్రాస్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన చంద్రశేఖర్‌నాయుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 2లక్షల60వేలు తీసుకొని 3నెలల పాటు పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండ,ఉద్యోగాలు ఇప్పించకుండ మోసం చేశాడని కర్నూలు పార్వతినగర్‌కు చెందిన కురువ ఆంజనేయులు,ఈశ్వర్ చందులు ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

# మనమిత్ర ద్వారా పౌర సేవలు అందించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సేకరిస్తున్న సర్వే పక్కడ్బందీగా నిర్వహించి నమోదు చేయాలన్నారు. 17శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆసుపత్రలను జియో ట్యాగింగ్ చేసి ఫోటో అప్‌లోడ్ చేయడంతో పాటు సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అత్యున్నత సేవలు అందించేందుకు మనమిత్ర వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసిందని అధికారులు సమర్థవంతంగా పనిచేస్తూ ముమ్మర సేవలను అందించాలన్నారు. అసంఘటిత కార్మికులను ఈశ్రామ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ నిమిత్తం 7 లక్షల లక్ష్యాన్ని కేటాయించిందని వచ్చే సోమవారం లోగా 2లక్షల కార్మికులను నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ విష్ణు మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో రెవెన్యూ, రీసర్వేకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్న నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో 198 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

## అహోబిలేశ్వరులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల దంపతులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పారువేట ఉత్సవాలలో భాగంగా అహోబిలేసుని ఉత్సవ పల్లకి సోమవారం అమ్మవారి శాలకు చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి దంపతులు స్థానిక అమ్మవారి శాలకు చేరుకొని ఉత్సవ పల్లకిలో కొలువు దీరిన శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అమ్మ



వారి శాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేశారు.కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, నాసారి ప్రసాద్, వైకాపా నాయకులు సింగం వెంక టేశ్వర్ రెడ్డి, శివ నాగిరెడ్డి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, యాద వాడ నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, సునీల్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి,బద్రి భాస్కర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి ఉన్నారు.

# చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిశీలించి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. సోమవారం నంద్యాల బొమ్మలసత్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్టపరిధిలో ఉన్నవాటిని తక్షణమే పరిష్కరించాలని, మళ్లీ పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆయన అన్నారు.




95 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఇందులో సివిల్ తగాదా లు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, అన్నదమ్ముల ఆస్థి తగాదాలు, తదితరమైనవి ఉన్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఎస్‌డీపీవో మందా జావలి ఆల్ఫోన్స్, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధులు,విలేకర్లు,కళాకారులకు రైల్వే చార్జీలో 50 శాతం రాయితీ పునఃరుద్ధరించాలి..!



ధర్నా నిర్వహిస్తున్న పెన్షనర్స్,విలేకర్లు,కళాకారులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** వృద్ధులు, విలేకర్లు,కళాకారులకు రైల్వే చార్జీలో గతంలో ఇస్తున్న 50శాతం రాయితీని పునరుద్ధరించాలని, జబ్బుతో బాధపడే వికలాంగులకు వారితో పాటు మరొక సహాయకారికి ఉచిత ప్రయాణం కల్పించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ ఎస్ సర్ఫుద్దీన్,బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మహేశ్వరరావు,సీనియర్ జర్నలిస్టు గోరంట్లప్ప,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధి టి మద్దిలేటిలు రైల్వే శాఖను కోరారు. సోమవారం ఉదయం రైల్వేస్టేషన్ ఎదుట బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం యాకోబ్ అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు,ప్రతికా ప్రతినిధులు,స్వచ్ఛంధ సంస్థలు,వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రయాణం ఖర్చుతో పాటు శ్రమతో కూడుకున్నదని కావున రైల్వే ప్రయాణం సులభంగా ఉంటుందన్నారు. 60ఏళ్లు నిండిన వృద్దులు ఇతరులపై ఆధారపడకుండ 50శాతం చార్జీతో బంధుమిత్రుల దగ్గరికి వెళ్లేవారని,విలేకర్లు పలు ప్రాంతాల్లో తిరిగి వ్యవస్థలో ఉండే లోపాలు,ప్రజల సమస్యలను సేకరించి ప్రభుత్వానికి,ప్రజల దృష్టికి తెచ్చేవారన్నారు. కళాకారులు వివిధ ప్రాంతాల్లో శిక్షణ పొందడం,ఉచిత ప్రదర్శనలు ఇచ్చేవారన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్బంగా గతంలో ఇచ్చిన రైల్వే రాయితీలన్నీ పునరుద్దరించాలని కోరారు. ధర్నా అనంతరం రైల్వే మాస్టర్ నాగరాజుకు వినతిప్రతం అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ శాఖల పెన్షనర్స్ మద్దిలేటి,చంద్రశేఖర్,పాపయ్య,బి నాగేంద్ర,రిటైర్డ్ డిఎస్పి పాపారావు,గోపినాథ్, వెంకట నర్సు పీటర్,పత్రికరంగం నుండి యుసుఫ్ ఖాన్,అంజి,వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, ఉస్మాన్‌భాష,యూనూస్,వర్మ,రమణగౌడ్,చిన్న భాష,సర్దార్,శంకర్‌రెడ్డి,అన్వర్‌భాష తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భాస్కర్ రెడ్డి ఇంటి నుండి సంత గేటు వరకు నూతన రోడ్డు నిర్మాణం కోసం అక్రమ కట్టడాల కూల్చివేత పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గత కొన్నేళ్లుగా ప్రధాన సమస్యగా ఉన్న రహదారి నిర్మాణంపై స్థానిక ప్రజలతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి ప్రజలను ఏకం చేశారు. వారికి ఇబ్బంది కలిగించకుండా గత శనివారం రోడ్డు నిర్మాణ పనులు సాగించాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శి అక్బర్ ఆధ్వర్యంలో ఆక్రమణ నిర్మాణాలు కూల్చివేతలు చేపట్టారు. స్థానిక మండల ఎంపీడీవో దస్తగిరి, తహసిల్దార్ పద్మావతి, ఎస్సై జగన్మోహన్ సమక్షంలో విస్తరణ పనులు ప్రారంభించారు.స్థానికులు కొంతమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ అక్రమ నిర్మాణాలు తొలగించుకున్నారు.కూల్చివేత పనులు అనంతరం మంగళవారం రోజున ప్రజలకు శాశ్వత కొళాయిలు ఏర్పాటు చేయడానికి పైపులైన్ పనులు ప్రారంభిస్తారని పంచాయతీ కార్యదర్శి అక్బర్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల భాగంగా నూతన రోడ్డు నిర్మాణం జరిగితే సౌకర్యంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి,ఉప సర్పంచ్ చిన్న లింగారెడ్డి, మండల సర్వేయర్ షాహిన్ పర్వీన్, విద్యుత్ ఏ ఈ కంబగిరి, ఈఓఆర్డీ రామ క్రిష్ణవేణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జిక్రియా, ఆచారి, రఘు రాముడు సిబ్బంది చిన్న రసూల్ ఖాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ పై జడ్పీ సీఈఓ సమీక్ష

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: :** జిల్లాలో స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామ, వార్డు సచివాలయాల పనితీరుపై జెడ్పి సీఈవో జి నాసర్ రెడ్డి సమీక్షించారు. సోమవారం సాయంత్రం జడ్పీ సీఈవో తన ఛాంబర్ నుంచి గూగుల్ మీట్ ద్వారా జిల్లాలో స్వచ్ఛభారత్ ప్రాధాన్యత, చాలా పని తీరుపై సమీక్షించారు. కార్యక్రమంలో ఆ డబ్బులు ఎస్ ఎస్ సి నాగేశ్వరరావు, డిపిఓ భాస్కర్, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ, డి పి ఆర్ సి కోఆర్డినేటర్ మంజులవాని పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

- సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు
- చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



అక్షర బ్యాసం కార్యక్రమంలో కరస్పాండెంట్ డా.వరప్రసాద్ రెడ్డి

**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రం లోని భవిష్య పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ డా.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అక్షర భాస్యం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం గురించి వివరించారు కళలకు, సంగీతానికి, విద్యకు దేవత సరస్వతి మాత అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్షల డప్పులు.. వేల గొంతుకల గోడ పత్రిక విడుదల

**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే ఎస్సీ వర్గీకరణ అమలుకై జరిగే లక్షల డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘం నాయకులు కోరారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గోడపత్రిక విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలోని మాదిగలు ,యువకులు ఉపకులాలు అందరు కలిసి ప్రతి ఇంటి నుండి ఒక డప్పు తీసుకోని చలో హైదరాబాద్ వెళ్లి విజయవంతం చేయాలని కోరారు.%వ% కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకట సుబ్బన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శివకుమార్ తదితరులు తెలిపారు.

గోడ పత్రికలను విడుదల చేస్తున్న నాయకులు

## స్మార్ట్ మీటర్లపై ప్రభుత్వం పునరాలోచించుకోవాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచించుకోవాలని ఎస్‌డీపీఐ నంద్యాల అధ్యక్షుడు హుస్సేన్ అన్నారు. స్మార్ట్ మీటర్లతో ఎక్కువ బిల్లులు వస్తుండటంతో వ్యాపార వర్గాలు, దుకాణ సముదాయాలు, మద్య తరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఏర్పడిందని, ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని వారు కోరారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నామమాత్రంగా నిధులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర మంత్రి సి.నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశ ప్రజలకు అద్దంలో చందమామను చూపి గోరుముద్దలు పెట్టినట్లు ఉందని ముస్లిం జేఏసీ అధ్యక్షులు అబ్దుల్ సమ్మద్ ఎద్దేవా చేశారు. బీహార్‌కు అగ్రగామిగా, ఆంధ్రప్రదేశ్‌కు నామమాత్రంగా నిధులు కేటాయించడం కేంద్ర వివక్షతకు నిదర్శనమని అన్నారు. 25 కోట్లుపైబడి ఉన్న మైనార్టీల సంక్షేమానికి రూ.3500 కోట్లే ఖర్చు చేయడం హాస్యాస్పదమని అన్నారు. కేంద్రం మైనార్టీల పట్ల తమ వివక్ష బహిరంగంగానే చాటినట్లైందని అన్నారు.

## పాలకుర్తిలో డెంగ్యూ కేసు నమోదు



**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని పాలకుర్తి గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడం జరిగిందని మలేరియా అధికారి సాయిబాబ తెలిపారు. పాలకుర్తి గ్రామంలో 16 యేళ్ల బాలికకు డెంగ్యూ లక్షణాలు ఉన్నాయని జిల్లా అధికారుల ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ప్రతాప్‌తో కలిసి డెంగ్యూ బాధితురాలి ఇంటికి వెళ్లి అక్కడ వాతావరణాన్ని పరిశీలించి తమ సిబ్బందితో దోమల నివారణ స్ప్రే చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలలో మురుగు నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే భోజన సమయంలో కుటుంబ సభ్యులు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు.ఎవరికైనా జలుబు,దగ్గు,జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని డాక్టర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

**కల్లూరు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదలకు పట్టణాల్లో 2సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించుకోవడానికి రుణాలు రూ.5లక్షలు ఇవ్వాలని సిపిఎం నాయకులు జి ఏసు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆద్వర్యంలో సెరీంనగర్ 30వార్డు 77 సచివాలయంలో వినతిపత్రం అంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మి,దేవి,అంజలి,,బజారి,గిరి,హనుమంతు,శ్రీలేఖ,కాలనీ ప్రజలు ఇళ్లస్థలాలకు అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి రాకముందు టిడిపి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిందని ఆ వాగ్దానాలు నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇళ్లస్థలాలు ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్క్రయకమంలో మధు,మహబూబ్,హుస్సేన్‌తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



యజ్ఞం చేస్తున్న దంపతులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశుమందీర్ నందు సోమవారం ఘనంగా వసంతపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు శిశుమందీర్ ఆచార్యులు పేర్కొన్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం 40 మంది చిన్నారులకు పురోహితులు ఫణిశర్మ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయించారు. అలాగే 5 మంది దంపతుల చేత యజ్ఞం చేశారు. అనంతరం పురోహితులు వారిచేత వినాయక పూజ చేసి, కుంకుమ అర్చన కూడా చేయించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కమిటీ సభ్యులు పార్థసారధి, కృష్ణారెడ్డి, సరస్వతి శిశుమందిర్ ఆచార్యులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు భీమరాజు మృతి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్యాపిలి మండల సీనియర్ పాత్రికేయుడు(మాజీ నేటి దినపత్రిక సూర్య) భీమరాజు అనారోగ్యంతో ఆదివారం రాత్రి కర్నూలు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈయన బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. అలాగే ప్యాపిలి మండల సీనియర్ పాత్రికేయుడిగా కూడా ప్రజలలో మంచి గుర్తింపు ఉంది. భీమరాజు మృతి తీరనిలోటని పాఠ శాల ఉపాద్యాయ బృందం, ప్యాపిలి మండల పాత్రికేయులు సంతాపం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న భీమరాజు కుటుంబానికి ప్రభుత్వం తరపున అందించే రూ.15వేలు అంత్యక్రియలకు మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్‌నాయక్ కుటుంబ సభ్యులకుఅందజేశారు.ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

## గురురాజలో వసంత పంచమి వేడుకలు



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న దస్తగిరిరెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం ఎన్‌జీవోస్ కాలనీలోని గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీగురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి, గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ పెద్దిరెడ్డి పద్మారెడ్డి, డైరెక్టర్లు మౌళాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి హాజరయ్యారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన వసంత పంచమి వేడుకల్లో 100 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. డాక్టర్ దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి మాతకు వసంత పంచమి ఎంతో ప్రీతికరమైనదని అన్నారు. ప్రతి ఏడాది పిల్లలచే పాఠశాలలో అక్షరాభ్యాసాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ పర్వదినాన చిన్నారులచే అక్షరాభ్యాసం చేయిస్తే వారు చక్కటి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించండి

## – నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి




**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డీఆర్‌వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డీఐఈవో సునీత, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ స్పెషల్ ఆఫీసర్ శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మార్చి 1 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల్లో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటీ తహసీల్దార్లను కేటాయించాలని డీఆర్‌వోను ఆదేశించారు. 66 పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణను ఆదేశించారు. మొదటి సంవత్సరం పరీక్షలకు జనరల్, ఒకేషనల్ మొత్తం 15,692 మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఆమె అన్నారు. రెండవ సంవత్సరం పరీక్షలకు జనరల్, ఒకేషనల్ మొత్తం 13,400 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, మంచినీటి సౌకర్యం ఏర్పాటుతో పాటు మాల్ ప్రాక్టిస్ జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. అలాగే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఎటువంటి అటంకం లేకుండా గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంత పరీక్షా కేంద్రాలకు నిర్ణీత వ్యవధిలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధింత ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో జీరాక్స్ సెంటర్లను మూసి వేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## డ్రైనేజీ కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే గౌరు చరిత



**కల్లూరు,మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు మండల కేంద్రం జాతీయ రహదారి సర్వీసు రోడ్డు వైపు గల డ్రైనేజీ కల్వర్లును పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత సోమవారం పరిశీలించారు. కల్వర్టు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టి త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు,అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఐఎంసి మెగా ఆయుర్వేదిక్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కల్లూరు,మేజర్ న్యూస్ :** నగరంలోని నందికోట్కూరు రోడ్డు నందు నూతన ఐఎంసి మెగా ఆయుర్వేదిక్ దుకాణ ప్రారంభోత్సవానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రబాకర్ యాదవ్ పాల్గొన్నారు.

# శివాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి ఫరూక్





**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ఆరోహణ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నెహ్రూనగర్‌లో శివాలయం నిర్మాణాన్ని గ్రామస్తులు కలిసి నిర్మించడం శుభపరిణామం అన్నారు. ఈశివాలయం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందించడంతో పాటు గ్రామ అభివృద్ధికి ఒక కేంద్రంగా మారాలన్నారు. నెహ్రూనగర్ గ్రామం అభివృద్ధిలో ముందుకు సాగాలని రహదారులు, తాగునీరు, విద్య, ఆరోగ్యపరంగా మరింత ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో శివాలయం నిర్మాణ కమిటీ సభ్యులు, వేద పండితులు, గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతపేట హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు



**డోన్, మేజర్‌న్యూస్:** పట్టనంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన సోమవారం సరస్వతీ మాత పుట్టిన రోజు సందర్భంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యుల, విద్యార్థుల సమక్షంలో సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల సమర్పించి సరస్వతీ దేవి శ్లోకమును తెలుగు ఉపాధ్యాయులు రాధ, భానుప్రకాష్‌రెడ్డి పలికించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సరస్వతి దేవి జ్ఞానప్రసాదిని అని, మనం ఎంతో వివేకంతో, విచక్షణతో జీవించాలని, ఎంత సంపాదించినా, విద్యతోనే వివేకం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, తద్వారా లక్ష్యసాధన సులభమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, వెంకటలక్ష్మి, శ్రీనివాసులు, అల్లిపీరా, ఎస్తేరమ్మ, లక్ష్మికాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధు సూదన్‌రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, రమేష్, దేవేంద్రప్ప, భారతి, లక్ష్మీప్రభావతి, హుస్సేన్‌భాను, ప్రసాద్‌రావు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు రైతులకు సహకరించాలి



తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణంలోని తెలుగుగంగ కార్యాలయంలో నూతనంగా తెలుగుగంగ ప్రాజెక్ట్ చైర్మన్‌గా నియమితుడైన సంజీవ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు నూతన కార్యాలయాన్ని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నికైన సంజీవ్‌కుమార్‌కు అభినందనలు తెలుపుతూ రైతులు చైర్మన్‌కు సహకరించాలన్నారు. కేసీ కెనాల్ రైతులందరి తరపున సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఆయకట్టు 60వేల ఎకరాల ఉందని ఇంకా పెంచుకునే అవకాశం కూడా చాలా ఉందన్నారు. తెలుగుగంగ రావడానికి కారణమైన ముఖ్య కారకుడు ఎన్‌టీరామారావుకు ధన్యవాదాలు తెలిజేయాలన్నారు. తెలుగుగంగ కింద ఉన్న రైతులందరికి డీసీలు, డైరెక్టర్లు చైర్మన్ తెలుగుగంగ సంబంధించిన అధికారులు ప్రతి ఒక్కరూ రైతులకు సహకరించి అందుబాటులో ఉండాలన్నారు. ఐదేళ్ళల్లో రైతులను పట్టించుకునే నాధుడే లేదన్నారు.

## కొలను భారతిలో 2వ రోజు కొనసాగిన అక్షరాభ్యాస కార్యక్రమాలు



అక్షరాభ్యాసం చేయిస్తున్న భక్తులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొలను భారతి పుణ్యక్షేత్రంలో వసంత పంచమి పురస్కరించుకొని రెండవ రోజు సోమవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పురోహితులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ఉన్న సరస్వతి అమ్మవారికి ఉదయం వేకువ జాముననే నదీ జలాలచే అభిషేకం, మహాణ్యాసపూర్వక ఏకవర రుద్రాభిషేకాలు, తదితర విశేష పూజలు గావించారు. అనంతరం ప్రత్యేక పూలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో భక్తులు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలను చేయించారు. దాదాపు 350 మంది చిన్నారులకు పైగా అక్షరాభ్యాసాలు జరిగాయి. భక్తులతో నిండిపోయింది. సప్త శివాలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసిన ఎన్ఎండి. ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మలబార్ ట్రస్టు ఆధ్వర్యంలో 21 మంది విద్యార్థినీలకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున స్కాలర్ షిప్‌లు టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పంపిణీ చేశారు. సోమవారం నంద్యాల ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ స్కాలర్‌షిప్ కార్యక్రమానికి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ 21 మంది విద్యార్థులకు దాదాపు రూ.2 లక్షలు అందజేయడం సంతోషకరమని అన్నారు. అలాగే విద్యార్థులకు, కళాశాలకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబీహా, నంద్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సునీత, వేణు, నాగేశ్వరరావు, గోవిందనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినీలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎన్ఎండీ ఫిరోజ్

# భార్యను చంపిన భర్త





హత్యకు గురైన మాభూన్నీ (ఫైల్ ఫోటో)

**తుగ్గలి ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోనే రాతన కొత్తూరు గ్రామం లో సోమవారం ఉదయం షేక్ మా బున్నీ (35) అనే మహిళ ను ఆమె భర్త షేక్ అక్బర్ బాషా హత్య చేసినట్లు మృతురాలు తల్లి కాసింబి తెలిపారు. మృతు రాలు తల్లి కాసింబి ఇచ్చిన వివరాల మేరకు రాతన కొత్తూరు కు చెందిన షేక్ బాబున్ని కు చెన్నంపల్లి గ్రామానికి చెందిన అక్బర్ భాష తో 15 సంవత్సరాల క్రితం వివాహం కావడం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు కూడా జన్మించారు. అయితే అక్బర్ భాష సైకోగా మారడంతో భర్తను వదిలేసి గత 8 సంవత్సరాల నుండి ఆమె పుట్టినిల్లు అయినా రాతన కొత్తూ రు గ్రామంలోని తల్లిదండ్రుల వద్ద జీవనం కొనసాగిస్తుంది. సోమవా రం ఉదయం తమ తల్లిదం డ్రులు వ్యవసాయ తోటలో వేరుశనగ పంటకు వ్యవ సాయ బోరు నుండి నీళ్లు కడుతూ ఉండగా అక్బర్ బాషా అక్కడికి వచ్చి షేక్ మాబన్నీ ను పిడి బాకు తో పొడవడంతో అక్కడక్కడే ఆ మె మృతి చెం దారు. దీంతో తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటక వైపు మొగ్గు చూపుతున్న..

# కంది రైతులు



- రైతుల నుండి నామమాత్రంగా కందులు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం...
- ఈ క్రాప్ చేసిన రైతుల నుండే కొనుగోలు..
- ఎకరాకు 4 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు..
- గరిష్టంగా 40 క్వింటాళ్లు వరకే కొనుగోలు..

**ఆలూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ ఏడాది కంది పంట వేసిన రైతులకు కంట్లో కళక పడినట్లు ధరల పథనంతో దిక్కు తోచని స్థితిలో పక్క రాష్ట్రాలకు కందులను తరలించి అమ్ముతున్నారు. ఆలూరు నియోజకవర్గంలో ఈ సారి కంది సాగు ఎక్కువగా ఉంది. అయితే ప్రభుత్వం కందులను కొనుగోలు చేస్తామని నామ మాత్రంగా కొనుగోలు చేసి చేతులు దులుపు కుంటున్నారు. రకరకాల నిభందనలతో కందులను అమ్మడానికి వెళ్లిన రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. మరోపక్క కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రం రాయచూరు లో కంది పంటకు భారీగా డిమాండ్ ఉంది. అక్కడ మార్కెట్ యార్డులలో కందులను క్వింటం రూ. 7600 నుండి 8200 కి పైగా పలుకగా ఏపీలో ప్రభుత్వం రూ.7550 మద్దతు ధరకు నామ మాత్రంగా కొనుగోలు చేస్తుంది. ఆలూరు నియోజకవర్గం నుండి కర్నూల్,రాయచూరు మార్కెట్ ల దూరం సమానంగా ఉన్నా కందుల ధరలలో సుమారు 600 నుండి 800 వరకు వ్యత్యాసం ఉండడంతో వేల టన్నుల కందులు కర్ణాటక కు తరలిపోతున్నాయి.దీంతో ఏపీ కి రావాల్సిన ఆదాయం కర్ణాటక కు పోతుంది.ఎన్డీఏ కూటమిలో ఉన్న ఏపీలో ధరలు తక్కువగా ఉండి ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్న కర్ణాటకలో కందుల ధరలు ఎక్కువగా ఉండడం రైతులకు ఆశ్చర్యాన్ని గురి చేస్తుంది. అందునా ప్రభుత్వం కందుల కొనుగోలు లో ఒక రైతుకు గరిష్టంగా 10 ఎకరాలు ఉండి ఈ క్రాప్ లో కంది పంట నమోదు చేసి ఉంటేనే కొనుగోలు చేస్తారు. కానీ కర్ణాటకలోని మార్కెట్ యార్డులలో ఇటువంటి నిబంధనలు లేకపోవడంతో ఏపీ రైతులు ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనలకు తాము ఎలా అమ్మాలని గత ఏడాది వైసీపీ ప్రభుత్వం కందులను మార్కెట్ ధర ఏది ఉందో ఆ ధరలు సుమారు 12 వేలకు పైగా ధర చెల్లించి రైతుల నుండి కొనుగోలు చేశారు.ఈ సారి మాత్రం రూ.7550 మద్దతు ధర అంటున్నారు. అయితే గత ఏడాదికి, ఇప్పటికి సుమారు రూ.4500 తేడా ఉండడం తమ కందులను వేర్ హౌస్ గోడౌన్ లలో చాలా మంది రైతులు భద్ర పరచడానికి సిద్ధం అయ్యారు.ఇప్పటికయినా ప్రభుత్వం పక్కనున్న కర్ణాటక కు కందులను తరలించకుండా ఏపీలో ధరలను కూడా కర్ణాటక ధరలతో సమానంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## సామాన్య ప్రజల ఆశాదీపం కేంద్ర బడ్జెట్

### – బిజెపి అధికార ప్రతినిధి సాయిప్రదీప్


మాట్లాడుతున్న సాయిప్రదీప్

**కర్నూలు,మేజర్ న్యూస్,ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా రూపొందించబడిందని సామాన్య ప్రజలకు ఆశాదీపం,అభివృద్ధి రథం కేంద్ర బడ్జెట్ అని బిజెపి అధికార ప్రతినిధి పిటి సాయిప్రదీప్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఓ ప్రకటనలో విడుదల చేశారు. వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా దేశ ప్రజల ఆదాయాన్ని అన్ని రంగాల అభివృద్ధిని పెంచే కీలకమైన బడ్జెట్ ఇది అని అన్నారు. వ్యక్తిగత ఆదాయపన్ను మినహాయింపు రూ. 12లక్షల వరకు పెంచడం మధ్య తరగతి వర్గాలకి చాలా ఉపయోగకరమని అన్నారు. పోలవరం ప్రాజెక్టు,విశాఖ ఉక్కు పరిశ్రమకు,పోర్టుల అభివృద్ధికి వేల కోట్ల నిధులు కేటాయించడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద దన్నుగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తు అభివృద్ధికి ఉపయోగపడేలా బడ్జెట్ రూపొందించడం హర్షణీయమన్నారు. ప్రధానమంత్రి,ఆర్థిక మంత్రులకు బిజెపి జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా రామాయణం పరిక్షలు అభినందన సభ


జ్ఞాపికలను అందచేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి

**కర్నూలు కల్చరల్,మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఆద్వర్యంలో సోమవారం జరిగిన రామాయణం పరిక్షలు నిర్వహించిన పాఠశాలల యాజమాన్యం మొదటి స్థానం పొందిన విద్యార్థినీ,విద్యార్థుల కు అభినందన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ రామాయణం మత గ్రంథం కాదని,భారత జాతీయ గ్రంథమని సామాజిక రామాయణంలో ఉండే పాత్రలన్నీ సామాజిక సమరసతను తెలియజేసే మహాగ్రంథమన్నారు. నవంబరు నెల మొదటి వారంలో రాష్ట్రంలో 108 ప్రైవేటు పాఠశాలలో సుమారు 10వేల మంది విద్యార్థులు పాల్గొని రామాయణం పరిక్షలు రాసిన అందరు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు టి.సి. మద్దిలేటి మాట్లాడుతూ తక్కువ సమయంలోనే కర్నూలు నగరంలో 15పాఠశాలలు ఈ రామాయణం పరిక్షలలో పాల్గొన్నారని రాష్ట్రంలోనే 800మంది విద్యార్థిని,విద్యార్థులతో 2వ స్థానంలో కర్నూలు జిల్లా ఉండటం తమకెంతో గర్వకారణమని అన్నారు. అనంతరం పాఠశాలలో యాజమాన్యాలకు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, విద్యార్థిని,విద్యార్థులకు జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమాన్ని రామాయణం పరిక్షల కన్వినర్ జంపాల రాధిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాయణం పరిక్షల రాష్ట్ర కన్వినర్ గూడా సుబ్రమణ్యం,ఆదిత్య విద్యాలయం అధినేత,విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవయ్య,జిల్లా కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్,సహ కార్యదర్శి ఈపూరి నాగరాజు,జిల్లా కోశాధికారి అయోధ్య శ్రీనివాసరెడ్డి,సహమాతృశక్తి కన్వినర్ పావని,జిల్లా దుర్గా వాహిని కన్వినర్ ఈపూరి లక్ష్మి,భరతమాత ప్రఖండ కార్యదర్శి ఉపేంద్రనాయక్,వరిసిద్ధి వినాయక ప్రఖండ బజరంగ్‌దళ్ కన్వినర్ జే.పి.సింగ్ పాల్గొన్నారు.

## తితిదే ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాలు

### – డాక్టర్ మల్లు వెంకటరెడ్డి,తితిదే


మాట్లాడుతున్న డాక్టర్ మల్లు వెంకటరెడ్డి

**కర్నూలు కల్చరల్,మేజర్ న్యూస్ :** రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆద్వర్యంలో కర్నూలు శివారులోని క్రెడో పాఠశాల నందు మంగళవారం ఉదయం 8గంటలకు సామూహిక సూర్య నమస్కార కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లుతిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి,పాఠశాల యాజమాన్యం టి శ్రావ్యలక్ష్మి,ఎస్.బి కార్తీక్ కుమార్‌లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు విద్యార్థులలో జ్ఞాపకశక్తి,దేహం పటుత్వం కలుగుతుందని ఈ కార్యక్రమాలు తితిదే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున,నిర్మల,హసీనా, సాయిశ్రీ,శశికళ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఆహారం విషయంలో శాస్త్రీయంగా నిరూపణ అయిన విధానాలే పాటించాలి


డాక్టర్ శంకర్‌ను సన్మానిస్తున్న వైద్యులు

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ఆహారం విషయంలో శాస్త్రీయంగా నిరూపణ అయిన విధానాలే పాటించాలని గుంటూరు మెడికల్ కాలేజ్ ఫార్మసికల్ విభాగాధిపతి డాక్టర్ శంకర్ అన్నారు. సోమవారం కర్నూలు మెడికల్ కాలేజీ నందు ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన జీవనశైలి మార్పులు-తక్కువ కార్బోహైడ్రేట్స్,ఎక్కువ ఆరోగ్యకర కొవ్వులు,ఇంటర్మిడియట్ ఫాస్టింగ్ అన్న అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన జీవనశైలిలో ఆహారంను సరిగా తీసుకోవడం లేదని అందువల్లనే మందులపై ఆధారపడుతున్నారన్నారు. అనేక రోగాలకు మూల కారణం ఆహారం అని దానికి ఔషదం కూడా జీవనశైలి,ఆహారాన్ని బట్టే ఉంటుందన్నారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు ఆహారానికి తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని రోగాల విషయంలో ఆహారం ప్రముఖ ప్రాత పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మకాలజీ,కమ్యూనిటీ మెడిషన్,న్యూరాలజీ విభాగాధిపతులు డాక్టర్ రాజేష్,డాక్టర్ సుధాకుమారి,డా.శ్రీనివాసులు,క్యాన్సర్ ఇన్స్టూట్ డైరెక్టర్ డా.ప్రకాష్,,దా.దామం శ్రీనివాసులు,వివిధ విభాగాల అధిపతులు,అసోసియేట్లు, అసిస్టెంట్లు,పిజీలు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధికి దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీఓ



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు యూనిట్స్ మంజూరు చేస్తున్నట్లు కర్నూలు ఎంపీడీవో జి రఘునాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు మండలంలోని వెనుకబడిన కులాల వారికి (బి.సి), ఆర్థికంగా బలహీన వర్గాల వారికి ( ఈ డబ్ల్యూ ఎస్ ) స్వయం ఉపాది కొరకు మరియు జనరిక్ ఫార్మసిస్ క్రింద, బి.సి ఉప కులాలకు 70 యూనిట్స్, ఆర్థికంగా బలహీన వర్గాల వారికి 11 యూనిట్స్ కేటాయించినట్లు తెలిపారు. కావున, మండలంలోని వెనుకబడిన కులాలకు చెందిన వారు మరియు ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన వారు ఈ నెల 07వ తేదీలోగా ఓబీఎంఎస్ ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన జిజిహెచ్ సూపరింటెండెంట్


ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** పేషెంట్ల కోసం ఏర్పాటు చేసిన రెండు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌లను సోమవారం జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.కె. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల హిందుస్థాన్ కోకాకోలా బెవరేజస్ మరియు వై4డి ఫౌండేషన్ పూణే వారి సౌజన్యంతో రెండు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఓపి కౌంటర్ మరియు సదరం క్యాంప్ దగ్గర ప్రారంభించినట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల కొరకు స్వచ్ఛంధంగా హిందుస్థాన్ కోకాకోలా బెవరేజస్ మరియు వై4డి ఫౌండేషన్ పూణే వారు ముందుకొచ్చి డొనేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. వేసవి దృష్ట్యా పేషంట్లకు స్వచ్ఛమైన మంచినీరు ఉచితంగా అందించడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యకమంలో సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటేశ్వరరావు,ఎమర్జెన్సీ విభాగపు హెచ్ఓడి డా.రామ్‌శివనాయక్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్,డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేల బెలుం మల్లేశ్వరస్వామికి సోమవారం పూజలు



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లె సమీపంలో గల నేల బెలుంలో శ్రీ మల్లేశ్వరస్వామి వారికి మాఘ మాసం సందర్భంగా సోమవారం ఘనంగా పూజలు నిర్వహించా రు. శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు , అలంకరణలు విశేషంగా నిర్వహించారు. బందా ర్లపల్లె గ్రామస్థులు మరియు కర్నూలు, అనంతపురం, నంద్యాల, కడప జిల్లాలకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మాఘమాసం శ్రీ మల్లేశ్వరస్వామికి ప్ర త్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించినట్లు అర్చకులు రవిస్వామి తెలిపారు. ఈ స్వామి వారి దేవాలయంలో ప్రతి సంవత్సరం కార్తికమాసంలో మూడవ సోమవారం వేలాది మంది భక్తులు వచ్చి స్వామి వారికి దర్శించుకుంటారు.

సూర్య

మంగళవారం | 04 ఫిబ్రవరి 2025

# AP TET Paper IIA

## Prevoius Paper (Held on 17/10/2024)

**1. కుడిచేతితో రాయగలిగిన వ్యక్తి ఎడమచేతితో కూడా రాయగలగడం**
1. అనుకూల బదలాయింపు
2. ద్విపార్శ్వ బదలాయింపు
3. ప్రతికూల బదలాయింపు
4. శూన్య బదలాయింపు

**2. పునఃస్మరణ, పునశ్చరణ, పునరభ్యసనంను ప్రోత్సహించే నియమం**
1. సంసిద్ధతా నియమం
2. ఫలిత నియమం 3. అభ్యాస నియమం
4. అవిరళ నియమం

**3. ప్రజాస్వామ్యం అనేది**
1. మూర్తభావన
2. ఆకార భావన 3. సాంఘిక భావన
4. అమూర్త భావన

**4. మిన్నోసోటా మల్టీఫెసిక్ పర్సనాలిటీ ఇన్‌వెంటరీ (ఎమ్ఎమ్‌పి) లో ప్రశ్నల సంఖ్య**
1. 10 2. 110
3. 505 4. 550

**5. ఎన్ఆర్‌బిసి అనగా**
1. నేషనల్ రెసిడెన్షియల్ బేస్డ్ సెంటర్స్
2. నాన్ రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్స్
3. నేషనల్ రిహాబిటేషన్ బేస్డ్ సెంటర్స్
4. నాన్ రిహాబిటేషనల్ బేస్డ్ కోర్స్

**6. క్రింది వానిలో సరికాని జత**
1. సమరూప మూలకాల సిద్ధాంతం – థరస్టన్
2. సామన్యీకరణ సిద్ధాంతం – చార్లెస్ జడ్
3. ఆదర్శాల సిద్ధాంతం – బాగ్లే
4. ట్రాన్స్ పొజిషన్ సిద్ధాంతం – గెస్టాల్ట్ వాదులు

**7. పెరుగుదలకు సంబంధించినది**
1. ప్రాగుక్తీకరించవచ్చును
2. నిరంతర ప్రక్రియ
3. మాపనం చేయవచ్చు 4. సమగ్రమైనది.

**8. పిల్లల గ్రాహ్యక పరీక్ష క్రింది వయస్సు వారికి ఉద్దేశించబడినది**
1. 6–10 సంవత్సరాలు
2. 2–13 సంవత్సరాలు 3. 3–10 సంవత్సరాలు
4. 5–12 సంవత్సరాలు

**9. నిష్పాదన పరీక్షకు ఉదాహరణ**
1. భాటియా ప్రజ్ఞ పరీక్ష
2. బినే–సైమన్ పరీక్ష 3. ఆర్మీ–ఆల్ఫా పరీక్ష
4. వెష్లర్ ప్రజ్ఞా పరీక్ష

**10. నిర్నింబంధిత ఉద్దీపనకు, నిబంధిత ఉద్దీపనను జోడించి నిబంధిత ప్రతిస్పందనను బలపడేటట్లు చేయడం**
1. అయత్న సిద్ధ స్వాస్థ్యం
2. ఉన్నత క్రమ నిబంధన
3. పునర్బలన నియమం
4. సాధారణీకరణ నియమం

**11. డౌన్స్ సిండ్రోమ్ అనేది**
1. క్రోమోజోముల లోపం
2. థైరాయిడ్ లోపం 3. ఎంజైమ్ లోపం
4. నరాల బలహీనత

**12. వారసత్వ సంక్రమణకు మూలకారణం**
1. హార్మోన్ 2. డిఎన్ఎ
3. సైటోప్లాజమ్ 4. ఎంజైమ్స్

**13. క్రింది వానిలో మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు అందజేసే సంస్థ కానిది**
1. కోర్సు ఎరా 2. ఉడాసిటీ
3. ఖాన్ అకాడమీ 4. ఎడ్‌రా

**14. ప్రత్యక్షంనకు సంబంధించి సరికాని ప్రవచనం**
1. సమన్వయ ప్రక్రియ
2. అవధాన, ఆలోచన ఇమిడి ఉంటాయి
3. నిశిత పరిశీలన ఉండదు
4. నేరుగా నిర్ధారించలేము.

**15. శిశువు ముందు క్రేయాన్‌లను పట్టుకోవటం, తరువాత ఆకారాలు చిత్రించడం అనేది క్రింది వికాస నియమాన్ని సూచిస్తుంది.**
1. వికాసాన్ని ప్రాగుక్తీకరించవచ్చును.
2. వికాసం పరస్పర సంబంధంగా కొనసాగును
3. వికాసం ఒక ఖచ్చితమైన దిశగా కొనసాగును.
4. వికాసం సాధారణ దిశ నుండి నిర్దిష్ట దిశగా సాగును.

**16. అభ్యసనం మందకొడిగా జరిగే దశ**
1. పీఠభూమి దశ 2. ప్రారంభ దశ
3. చాంచల్య దశ 4. లాక్షణిక దశ

**17. ఆర్‌టిఇ యాక్ట్ 2009 చట్టంలో ఉన్నవి**
1. 5 అధ్యాయాలు, 32 సెక్షన్‌లు
2. 6 అధ్యాయాలు, 30 సెక్షన్‌లు
3. 7 అధ్యాయాలు, 38 సెక్షన్‌లు
4. 3 అధ్యాయాలు, 21 సెక్షన్‌లు

**18. పొదుపు గణన సూత్రం**
1. (మొత్తం అభ్యసన ప్రయత్నాలు – తప్పు అభ్యసన ప్రయత్నాలు/ మొత్తం అభ్యసన ప్రయత్నాలు) ×100
2. (పునరభ్యసన ప్రయత్నాలు–అసలు ప్రయత్నాలు/ అసలు ప్రయత్నాలు)×100




3. (మొత్తం అభ్యసన ప్రయత్నాలు–ఒప్పు అభ్యసన ప్రయత్నాలు/మొత్తం అభ్యసన ప్రయత్నాలు)×100
4. (అసలు ప్రయత్నాలు–పునరభ్యసన ప్రయత్నాలు/ అసలు ప్రయత్నాలు)×100

**19. "విద్య ద్విధృవ ప్రక్రియ" అన్నవారు**
1. జాన్‌డ్యూయి 2. పియర్సన్
3. జాన్ ఆడమ్స్ 4. ఒ.బి. స్మిత్

**20. ఎన్ఇపి–2020 ప్రకారం మాధ్యమిక దశ వయస్సు**
1. 11–14 సంవత్సరాలు
2. 14–18 సంవత్సరాలు
3. 8–11 సంవత్సరాలు
4. 16–18 సంవత్సరాలు

**21. చైల్డ్ లైన్ టోల్‌ఫ్రీ నెంబరు**
1. 104 2. 1234
3. 108 4. 1098

**22. క్రింది వానిలో ఉన్నత స్థాయి మానసిక ప్రక్రియ**
1. ప్రశ్నించడం 2. విశ్లేషించడం
3. పరిశీలించడం 4. పోల్చడం

**23. పాఠశాల స్థాయిలో పిల్లలు ఉత్తీర్ణులు కాకపోవటానికి కారణాలను జాన్‌హోల్ట్ అనే విద్యావేత్త ఎ,బి,సి లుగా వివరించాడు. ఇందులో ఎ,బి,సిలు అనగా**
1. ఎ–ఎఫ్రైడ్, బి–బోర్‌డమ్, సి–కన్‌ఫ్యూజన్
2. ఎ–ఎచీవ్‌మెంట్, బి–బేసిక్, సి–కమ్యూనికేషన్
3. ఎ–ఎట్రాక్టివ్, బి–బేస్, సి–క్లాసిఫికేషన్
4. ఎ–ఏవరేజ్, బి–బెస్ట్, సి–చిల్డ్రన్ హూ నీడ్స్ సపోర్ట్

**24. 1 వైబి విలువ**
1. 1024 ఇబి 2. 1024 టిబి
3. 1024 జిబి 4. 1024 జడ్‌బి

**25. ప్రేరేపిత విస్మృతి అనేది క్రింది రక్షక తంత్రము**
1. ప్రక్షేపణం 2. హేతుకీకరణం
3. దమనం 4. విస్థాపనం

**26. పూర్వ వయోజన దశలో కనిపించే సద్గుణం (ఎరిక్‌సన్ ప్రకారం)**
1. ప్రేమ 2. విశ్వసనీయత
3. సంరక్షణ 4. సూక్ష్మబుద్ధి

**27. క్రింది వానిలో భాషా నైపుణ్యం కానిది**
1. వినడం 2. మాట్లాడడం
3. ప్రశ్నించడం 4. కథలు చెప్పడం

**28. విద్యార్థులు అర్థం చేసుకోకుండా సంస్కృత శ్లోకాలు వల్లించడం**
1. నిష్క్రియాత్మక స్మృతి
2. తార్కిక స్మృతి 3. బట్టీ స్మృతి
4. స్వల్పకాలిక స్మృతి

**29. 'సంధి దశ' అని పిలిచే దశ**
1. నవజాత శిశువు దశ 2. శైశవ దశ
3. పూర్వబాల్య దశ 4. కౌమార దశ

**30. నైతిక తీర్పులను చేసే నియంత్రణశక్తి అధికంగా అంతర్లీనం అయ్యే కోల్‌బర్గ్ నైతిక వికాస దశ**
1. 4వ దశ 2. 3వ దశ
3. 6వ దశ 4. 5వ దశ

**31. కుక్షిని నిఖిల జగంబుల**
**నిక్షేపము జేసి ప్రళయ నీరధి నడుమన్**
**రక్షక వటపత్రముపై**
**దక్షత పవళించునట్టి ధన్యుడు కృష్ణా!**
**'వటపత్రము' అనగా**
1. రావి ఆకు 2. మర్రి ఆకు
3. తమలపాకు 4. అరటాకు

**32. 'ఎదలోపలి యెదలో నెమ్మదిలో జీవిత రహస్య మార్గమ్ములలో' నుండి పుట్టినది భావకవిత. దీనినొక ప్రత్యేక మార్గముగా ననుష్ఠించినవారు నవ్య కవులే. కనుక దెనుగు సారస్వతమునకు సంబంధించినంతవరకీ భావకవిత యొక నూతన ప్రక్రియ యనియు నీ యుగము యొక్క విలక్షణత యనియు నంగీకరింపక తప్పదు.**
**పై గద్యాన్ని అనుసరించి అసత్యాన్ని గుర్తించండి.**
1. భావ కవిత నూతన ప్రక్రియ
2. భావకవిత ఈ యుగానికి విలక్షణత
3. భావకవితను ప్రత్యేక మార్గముగా అనుష్ఠించింది నవ్యకవులు
4. జీవిత రహస్య మార్గాల నుండి భావకవిత పుట్టలేదు.

**33. మన భారతీయలిపి కూడా చాలా ప్రాచీనమైనదని, చిత్రలిపి నుంచే స్వతంత్రంగా పరిణమించినదని పలువురు ప్రాచ్య పాశ్చాత్య విద్వాంసుల విశ్వాసం. మనకు ప్రాచీనతమ సాహిత్యమైన ఋగ్వేదంలోను, శతపథ బ్రాహ్మణంలో ఉన్న అక్షర, వర్ణ చర్చను బట్టి మనకు లేఖన పద్ధతి ఉండి ఉంటుందని ఊహించడానికి అవకాశముంది. క్రీస్తుకు పూర్వం 8వ శతాబ్ది వాడైన పాణిన్యాచార్యుడు అష్టాధ్యాయిలో లిపి, లిపికర శబ్దాలను, యవనానీ అనే లిపి విశేషాన్ని తెలిపాడు.**
**భారతీయ లిపికి మూలం**
1. లిపికర 2. గుప్తలిపి
3. చిత్రలిపి 4. స్వర్ణలిపి

**34. కాదు సుమీ దుస్సంగతి**
**పోదుసుమీ కీర్తికాంత పొందిన పిదపన్**
**వాదు సుమీ యప్పిచ్చుట**
**లేదు సుమీ సతుల వలపు లేశము సుమతీ!**
**పై పద్యంలో కలహానికి కారణమయ్యేది**
1. చెడు స్నేహం 2. అప్పునిచ్చుట
3. కీర్తికాంత 4. లేశము

**35. ఇదంతా చూస్తూ నిలబడిపోయాను నేను. ఈ వాక్యంలో 'చూస్తూ' అనేది**
1. అప్యర్థకం 2. క్త్వార్థకం
3. చేదర్థకం 4. శత్రర్థకం

**36. 'వలనన్, కంటెన్, పట్టి' అనేవి**
1. ద్వితీయా విభక్తి ప్రత్యయాలు
2. తృతీయా విభక్తి ప్రత్యయాలు
3. షష్ఠీ విభక్తి ప్రత్యయాలు
4. పంచమీ విభక్తి ప్రత్యయాలు

**37. 'అంగట్లో అరువు తల మీద బరువు' అనేది ఒక**
1. సామెత 2. కళారూపం
3. జాతీయం 4. పొడుపుకథ

**38. 'పరోపకారం' ఇతివృత్తంగా గల పాఠం**
1. ఏ దేశమేగినా 2. ఇల్లలకగానే
3. ఆకుపచ్చశోకం 4. తీర్పు

**39. 'చిత్రం గురించి వివరించు' అనేది**
1. విధ్యర్థక వాక్యం 2. ఆశీరర్థక వాక్యం
3. ప్రశ్నార్థక వాక్యం 4. వ్యతిరేకార్థక వాక్యం

**40. నన్నయ వీరి ఆస్థాన కవి**
1. మనుమసిద్ధి 2. ప్రౌఢదేవరాయలు
3. నారాయణ భట్టు 4. రాజరాజ నరేంద్రుడు

**41. 'ఆయతి' పదానికి అర్థం**
1. సిద్ధం 2. ప్రభావం
3. పరిగెత్తు 4. పెదవి

**42. 'ఈ మహారాజు సాక్షాత్తూ పరమేశ్వరుడే' ఈ వాక్యంలోని అలంకారం**
1. స్వభావోక్తి 2. ఉత్ప్రేక్ష
3. ఉపమా 4. రూపక

**43. 'మానవా నీ ప్రయత్నం మానవా' అనేది**
1. ఛేకాను ప్రాసాలంకారము
2. లాటాను ప్రాసాలంకారము
3. యమకాలంకారము 4. శ్లేషాలంకారము

**44. 'శీతోష్ణం' అనే పదం ఈ సమాసానికి సంబంధించినది**
1. ద్వంద్వ సమాసం
2. నఞ్ తత్పురుష సమాసం 3. ద్విగు సమాసం
4. విశేషన ఉభయపద కర్మధారయ సమాసం

**45. 'తీర్పు' పాఠ్యాంశం ఈ గ్రంథం నుండి స్వీకరించడమైనది.**
1. ఉదయశ్రీ 2. కరుణశ్రీ
3 విజయశ్రీ 4. తెలుగుబాల శతకం

**46. 'ఉదకము' పదానికి పర్యాయపదాలు**
1. వనము, జనుము
2. సలిలము, జలము 3. తగరము, సీసము
4. తల్పము, కల్పము

**47. 'తోయజము' పదానికి వ్యుత్పత్త్యర్థం**
1. భూమి నుండి పుట్టునది
2. పద్మములకు నిలయమైనది
3. నీటియందు పుట్టినది
4. శాలము నుండి జనించునది

**జవాబులు :**
1)2, 2)3, 3)4, 4)4, 5)2, 6)1, 7)2, 8)3, 9)1, 10)3, 11)1, 12)2, 13)4, 14)3, 15)4, 16)3, 17)3, 18)4, 19)3, 20)2, 21)4, 22)2, 23)1, 24)4, 25)3, 26)1, 27)3, 28)3, 29)4, 30)3. 31)1, 32)4, 33)3, 34)2, 35)4, 36)4, 37)1, 38)4, 39)1, 40)4, 41)2, 42)4, 43)3, 44)4, 45)2, 46)2, 47)3

# గోనెగండ్ల సెక్షన్ ఎల్లెల్సీ కాలువకు తగ్గిన నీటి మట్టం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** తుంగభద్రడ్యాం నుంచి ఎల్లెల్సీ కాలువకు విడుదల అయ్యేనీరు గత వారం రోజులుగా తగ్గించి, కర్ణాటక ప్రాంతంలో రైతులు వరి కోతలు పూర్తి చేసుకోని మరో సాగు చేసుకునేందలకు గాను నీటి వాడుకుంటున్నట్లు సమాచారం దీంతో ఆంధ్రకు వచ్చే నీటి మట్టం తగ్గినట్లు తెలుస్తుంది. ఈ రబీ సీజన్ లో గోనెగండ్ల సెక్షన్కు 175 క్యూసెక్కుల నీరు విడుదల కావాల్సి ఉంది. అయితే కేవలం 53 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల అవుతుంది. కాలువలో నీటి మట్టం పడిపోవడంతో గోనెగండ్ల సెక్షన్ ఇరిగేషన్ అధికారులు కోడుమూరు కు 10 క్యూసెక్కులు విడుదల చేసి మిగిలిన 43 క్యూసెక్కులను గోనెగండ్ల సెక్షన్లోని పంటకాలువలకు, తాగునీటి పథకాలకు విడుదల చేసుకుంటున్నారు. నీటి మట్టం పడి పోవడంతో గత కొన్ని రోజులు క్రితం గాజులదిన్నె ప్రాజెక్టుకు ఎల్లెల్సీ నీటిని మళ్లించే ఇరిగేషన్ అధికారులు నిలుపి వేశారు. దీంతో గాజులదిన్నె ప్రాజెక్టులో ప్రస్తుతం 22 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఎల్లెల్సీనీరు జీడీపీ లో నిలువ ఉంచితేనే వచ్చే వేసవిలో తాగునీటి పథకాలను నీరు అందుతుంది. లేకపోతే వచ్చే వేసవిలో గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఉన్న బండగట్టు, డోన్, క్రిష్ణగిరి, కోడుమూరు, కర్నూలు, గూడురు, బెళగల్ ప్రాంతాల నీటి పథకాలకు ఇబ్బందులు తప్పవు. గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఈ ఏడాది 14000 ఎకరాలు సాగు అవుంది. ప్రాజెక్టులో ఉన్న నీరు పంట పొలాలకు సరిపోతే ఇక తాగునీటి పథకాలకు ఇబ్బందులు తప్పవని పరిశీలకులు బావిస్తున్నారు.

# రథ సప్తమి సందర్భంగా తితిదే ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాలు

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**




**కర్నూలు టౌన్,మేజర్ న్యూస్:** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని క్రెడో పాఠశాల నందు మంగళవారం ఉదయం 8-00 గంటలకు సామూహిక సూర్య నమస్కార కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, పాఠశాల యాజమాన్యం టి. శ్రావ్యలక్ష్మీ, ఎస్.బి. కార్తిక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడంవల్ల ఆరోగ్యంతోపాటు విద్యార్థులలో జ్ఞాపకశక్తి, దేహం పటుత్వం కలుగుతుందని ఈ కార్యక్రమాలు తితిదే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.. సీఐ సురేష్ కుమార్ రెడ్డి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ, ఎస్ఐలు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కృష్ణానగర్,మద్దూరు గ్రామంలో ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ఆన్లైన్ మోసాలు పై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిఐ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఫేస్బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ లాంటి వాటిలో అమ్మాయిలు తెలియని ఫోటోలు షేర్ చేసుకోవద్దని సూచించారు. తద్వారా ఫోటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ జరుగుతున్నాయన్నారు మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. వాహనాలు నడిపే సమయంలో అతివేగం, అతి విశ్వాసం పనికి రాదన్నారు. కుటుంబ సభ్యులను గుర్తుంచుకుని వాహనాలు నడిపితే ఎవరూ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండదన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# దిష్టి బొమ్మల్లా మారిన నీటిగుమ్మిలు

**నీటిగుమ్మిలు ఏర్పాటు చేశారు.. చుక్కనీరు ఏవి..?**

**నీటి ఇబ్బందితో అల్లాడుతున్న గ్రామాల ప్రజలు**



మర్మతులు నోచుకోలేదని చేతి పంపు బోరు

**పెద్దకడుబూరుమేజర్ న్యూస్ :** వేసవి కాలం ప్రారంభమైంది. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన నీటి గుమ్మిలు ఏర్పాటు చేసిన నీటి గుమ్మిళ్లు ఏళ్లు గడుస్తున్నానీటిచుక్కనీరు రాక ట్యాంకులు దిష్టిబొమ్మల్లాగా నిలిచాయి.దీంతో గ్రామాల్లోని ప్రజలు తమ దాహార్తిని తీర్చుకొనేందుకు వ్యవసాయ బోర్లు బావుల వద్దకు పిల్ల పాపలతో వెళ్లిమంచినీరు తెచ్చికొని తమ దాహాన్ని తీర్చుకుంటామని గ్రామాల ప్రజలువాపోతున్నారు.ముఖ్యంగా పెద్దకడుబూరు మండలంలోపరిధిలోని కల్లుకుంట. మేకడోనా. గవిగట్టు. పీకలబెట్టా. బసలదోడ్డి. నాగలాపురం. చిన్న తుంభళం. బాపురం హెచ్. మురువణీ. జాలవాడీ కంభళదహల్. కంభళదిన్నే. పెద్దకడుబూరు. కొత్తగొల్లలదొడ్డి. గంగులపాడు హనుమాపురం. తదితర గ్రామాలలో ప్రజలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి లక్షలాది రూపాయలు వెచ్చించి మిని నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. అయితే ఈ ట్యాంకులను మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆర్భాటంగా ప్రారంభించారు. అయితే నెలల గడవక ముందే ట్యాంకుల్లో చుక్కనీరు రాక అవి దుమ్ము ధూళితో పాటు చెత్త చెదారం నిండి పోయి అవి నిరుపయోగంగా మారిపోయాయి. అయిన అయా గ్రామాల సర్పంచులు. పంచాయతీ కార్యదర్శిలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శిలు కూడా ఎ ఒక్కరు కూడా గ్రామాలలో పర్యటించిన దాఖలాలు లేవన్నారు. కనీసం సిపిడబ్ల్యూఎస్ స్కీం బోర్లు చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్నా అధికా రులు పంచాయతీ సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి కూడా వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. కనీసం శుభ్రం చేయడం లేదు. అలాగే ప్రతి గ్రామంలో చేతి పంపు భోర్లుకూడా మరమ్మతులకు నోచుకోవడం లేదనిప్రజలు వాపోతున్నారు. అలాగునే అనేక గ్రామాల్లో ఫ్లోరైడ్ నీరువల్ల ఆ నీటిని తాగలేక మినరల్ వాటర్ ను బిందె నీరు ఖరీదు రూ10.ల నుండి రూ. 20లు వరకు కొనుగోలు చేసి ఆనీటిని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో నీరు రాక వందల సంఖ్యలో నీటి వృథా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా గ్రామీణా నీటి సరఫరా విభాగం అధికారులు స్పందించి వెంటనే మిని గుమ్మిలకు చేతిపంపు బోర్లను మర్మతులు చేపట్టి వాటిని సద్వినియోగం లోకి తీసుకోని రావాలని అయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# పొటేళ్ళు పోటీల పందేలు

**కోసిగి మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామంలో పొట్టేళ్ళ పోటీలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ పొట్టేళ్ళ పందేలను వివియస్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టారు. సజ్జలగుడ్డం గ్రామంలో దేవర ఉత్సవాలు సందర్భంగా ఈ పోటీలను చేపట్టినట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ పోటీల్లో దాదాపుగా 18పొట్టేళ్ళు పాల్గొన్నాయన్నారు. అయితే గౌళ్ళ సూర్యప్రకాష్‌కు చెంది దేవా అనే పొటేలు పోటీలో గెలుపొంది మొదటి స్థానాన్ని సంపాదించుకుంది. ఈ గెలుపొందిన పొటేలుకు 15వేల రూపాయలు బహుమతి ప్రధానం చేసినట్లు వారు తెలిపారు.

# లక్ష డప్పులు.. వెళ్లగొంతులు పోస్టర్ ఆవిష్కరణ



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో సోమవారంలక్షడప్పులు.. వెళ్లగొంతులు పోస్టర్‌ను ఏమార్పియస్ మండల నాయకులు ఆవిష్కరించారు.ఏబిసిడి వర్గీకరణ కోసం ఈనెల ఏడున హైదరాబాద్‌లో బారిఎత్తున పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో లక్ష డప్పులు.. వెళ్లగొంతులు కార్యక్రమంకు రెండుతెలుగురాష్ట్రాల మాదిగ జాతిముద్దు బిడ్డలు ఏహోదాలో వున్నా, ఏ స్థాయిలో వున్నా ప్రతి ఒక్కరు ఒక్క డప్పుతో తరలిరావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా సోమవారం లక్ష డప్పులు.. వెళ్లగొంతులు పోస్టర్‌ను మండల ఎమ్మార్పియస్ నాయకులు ప్రేమర నాగరాజు,రాజు, అశోక్, పలుకు దొడ్డి మాజీ సర్పంచ్ వెంకటేష్, తిమ్మప్ప, తిమ్మం దొడ్డి యేసురాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తోడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**వైసీపీ మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి**



**తుగ్గలి ,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థుల ఫీజులు చెల్లించడం లేదని, అందువల్ల విద్యార్థులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలవాలని మంగళవారం కర్నూల్ పట్టణంలో చేపడుతున్న విద్యార్థులకు తోడు కార్యక్రమాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు కర్నూలుకి మంగళవారం తరలిరావాలని ఆయన కోరారు. ఐదేళ్ల జగన్ పాలనలో విద్యారంగానికి రూ.73 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతోందని, అయితే ఇప్పటివరకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.3900 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు . వీటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కర్నూల్ లో ఫీజు పోరు చేపట్టనున్నట్లు తెలిపారు. అందువల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ విశాలాక్షి సమేత ఓంకారేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా



ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** గోస్పాడు మండలం నెహ్రు నగరం గ్రామంలో శ్రీ విశాలాక్షి సమేత ఓంకారేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొన్నారు. బివి కొండారెడ్డి పిలుపుమేరకు ఎమ్మెల్యే ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని శ్రీ ఓంకారేశ్వర విశాలాక్షి అమ్మ వార్లను దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాలువా, పూలమాలతో సత్కరించారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ**



**కర్నూల్ నగరం, మేజర్ న్యూస్ :** నగరంలో వివిధ కాలనీలకు సంబంధించిన ప్రజలు తెలుపుతున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 15 అర్జీలు వచ్చాయన్నారు. సంబందిత అధికారులు స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక శారదా విద్యానికేతన్ పాఠశాల నందు సోమవారం ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులకు వసంత పంచమిని పురస్కరించుకొని అక్షరాభాస్యం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం। 04 ఫిబ్రవరి 2025



# టౌన్ బ్యాంక్ చైర్మన్ గిరిపై... ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి

**ఎమ్మిగనూరు మేజర్‌న్యూస్ ప్రతినిధి / టౌన్ :** పద్మశ్రీ మాచాని సోమప్ప నెలకొల్పిన సహకార సోసైటీల్లో ఒకటైన ఎమ్మిగనూరు కో–ఆపరేటవ్ టౌన్ బ్యాంకు పేద మధ్య తరగతి కుటుంబాలను ఆదుకుంటుంది. అలాంటి బ్యాంకు చైర్మన్ గిరిపై ఆర్యవైశ్యులైన ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి నియామకం ఇది రెండో సారి. మాజీ మంత్రి బి.వి మోహన్ రెడ్డి కుటుంబానికి చెదోడు వాదోడుగా ఉంటున్న ఉరుకుందయ్య శెట్టిపై 2016–19 మధ్య కాలంలో ఎమ్మెల్యే బి.వి జయనా గేశ్వరరెడ్డి ప్రప్రథమంగా ఒక్కసారి టౌన్ బ్యాంకు చైర్మన్ అవకాశం ఇస్తే ఖాతాదారుల సేవలే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తూ పాత బకాయిల వసూ ళ్లలో వృద్ధిని పెంచుతూ ఉరుకుం దయ్య శెట్టి మూడేళ్ల పాలన ముచ్చట అనిపించారు. 5ఏళ్ల తర్వాత కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మరో సారి అవకాశం దక్కించుకున్న ప్రతాప్ ఉరుకుంద య్య శెట్టి మాచాని సోమప్ప ఆశయసాధనలో పయ నిస్తా అంటూన్నారు. బి.వి కుటుంబం తనపై పెట్టిన నమ్మకాన్ని నెరవేరుస్తానంటూనే గతంలో మాదిరి గానే ఖాతాదారులతో ఒప్పించ్చి, మెప్పించి బకాయి లు వసూలు చేయడంతో పాటు రుణాలు అందించడంతో కూడా ముందుంటామన్నారు. రుణాలు అంది సొసైటీ నియమాలతో అందించడం జరు గుతుందని ఖాతాదారులు గుర్తుంచుకోని బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటు అందించాయి..

**ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరుస్తా :** ఎంతో నమ్మకంతో బి.వి కుటుంబం అందించిన అవకా శాన్ని బ్యాంకు ఖాతాదారుల కోసం సమయం కేటాయించి బ్యాంకు అభివృద్ధికి బాటలు వేస్తాం అంటూ ప్రతాప్ ఉరుకుందయ్య పేర్కొంటున్నారు. ప్ర పంచ దేశాల్లో చేనేత కుటుంబాలకు పేరు తెచ్చి పేద లను ఆదుకునేందుకు ఓ బ్యాంకును ఏర్పాటు చేసిన పద్మశ్రీ మాచాని సోమప్ప ఆశయసాధనలో రెండోసా రి అవకాశం రావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుం దన్నా రు. ఇదే తనకు బ్యాంకు అభివృద్ధి పరచడానికి ఏడు పదుల వయస్సు దాటిన రెట్టింపు ఉత్సహం అందిస్తుందన్నారు.

**విద్యకు తగ్గా పదవిలో పగ్గాలు**

నందవరం మండలం నాగలదిన్నె గ్రామానికి చెందిన ప్రతాప్ నరసయ్య, లక్ష్మీ నరసమ్మల ఏడుగురు సం తానంలో ప్రథముడు ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి. 1949 జూలై 1వ తేదిన జన్మించిన ఉరుకుందయ్య అప్పట్లోనే ఎం.కాం విద్యను అభ్యసించారు. విద్యకు తగ్గా పదవి దక్కడంతో ఎమ్మిగనూరు టౌన్ బ్యాంకు అభివృద్ధికి బాటలు పడుతాయని చెప్పవచ్చు. ఆయన విద్యాభ్యాసం ముగియగానే ఎమ్మిగనూరు వ్యవసా య మార్కెట్ యార్డులో కమీషన్ ఏజెంట్‌గా వ్యాపార రంగంలో అడుగులు వేశారు. ఆ నాటి నుండే ఎమ్మి గనూరు పట్టణంలో స్థిరపడ్డారు. రైతుల పట్ల ఎంతో మంచిపేరు తెచ్చుకున్న ప్రతాప్ ఉరుకుందయ్య ఒక్కసారి వచ్చిన టౌన్‌బ్యాంక్ అధ్యక్ష అవకాశంలో టౌన్ బ్యాంకులో డిపాజిట్ల సేకరణ మొదు లుకొని సహకార సంఘాల అభివృద్ధి బాటలో బ్యాంకును ముం దు ంచారు. ఆయన ఆర్యవైశ్యుల సంఘంలో గౌరవ అధ్య క్షులుగా కొనసాగుతూ పేద ఆర్యవైశ్యు లను ఆదుకో వడంలో ముందుటారని చెప్పవచ్చు.

**7వ తేదిన పాలకవర్గం ప్రమాణం**

ఎమ్మిగనూరు కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలక వర్గాన్ని నియమిస్తూ కూటమి ప్రభుత్వం జి.ఓ 561ని విడుదల చేసింది. ఇందులో భాగంగా ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి అధ్యక్షులుగా నియమి స్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలక వర్గంలో బం డా నర సప్ప, ఎం. మహబూబ్ బాషా, యు. రవికు మార్, బి. భీమేష్, వి. రాజు, వెంకటేశ్వర రెడ్డి, షాలేం, నరసింహులు, నవీన్ కుమార్, జి. వెంకటగిరిలకు చోటు కల్పించారు. వీరు ఫిబ్రవరి 7వ తేదిన టౌన్ బ్యాంకులో ఎమ్మెల్యే బి.వి కో–ఆపరేటివ్ అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం ఉంటుంది.

# దరఖాస్తులను నిర్ణీత గడువులోగ పరిష్కరించాలి

**– జాయింట్ కలెక్టర్ బి.నవ్య**

**కర్నూలు,మేజర్ న్యూస్,ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ బి నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునాయన ఆడిటోరియంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆదోని సర్వే శాఖ వద్ద 51 ఆర్డీఓ 29,పత్తికొండ ఆర్డీఓ 39,కర్నూలు ఆర్డీఓ 34,సర్వే శాఖ 24 రీఓపెన్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. 22ఎ గ్రీవెన్సీలు జిల్లాలో సుమారు 326ఓపెన్ అయ్యాయని ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిఎంఓ గ్రీవెన్సీలకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు,కొండయ్య,జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న జెసి నవ్య



హాజరైన అధికారులు

# నిబంధనలు పాటిస్తు వ్యాపారం చేసుకోండి – ఎమ్మెల్యే బుడ్డా

**– చెంచుల వ్యాపారానికి భరోసా నిచ్చిన ఎమ్మెల్యే బుడ్డా**



ఎమ్మెల్యే బుడ్డాకు సమస్యను విన్నవించుకుంటున్న చెంచులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శివరాత్రి పండుగ సందర్భంగా చెంచుచులు నిబంధనలు పాటిస్తు అటవీ మార్గంలో వ్యాపారం చే సుకోని జీవనోపాధి పొందాలని, అండగా ఉంటానని శ్రీశైలం నియోజకరవ్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బైర్లూటి, నాగలూటి చెంచుగూడేలకు చెందిన చెంచులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్థానికి టిడిపి కార్యాలయంలో కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. శివరాత్రి పండుగను పురస్కరించుకొని లక్షలాదిగా శివస్వాములు, భక్తులు అటవీ మార్గం గుండా మహాశివుడిని దర్శించుకునేందుకు శ్రీశైలం చేరుకుంటారు. ప్రతి శివ రాత్రికి నడక మార్గంలో చెంచులమైన మేము కనీస అవసరాలు తీర్చే చిరువ్యాపారాలు చేసుకుంటు జీవనోపాధిని పొందుతాము. అయితే ఈ సారి అటవీ శాఖ అధికారులు వ్యాపారాలు చేసుకునేందుకు వీలు లేదని ఖరాకండిగా చెబుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఎలాంటి ఉపాధి లేక కుటుంబ పోషణ కష్టతరమై విల విలలాడుతూ శివరాత్రి కోసం కొండంత ఆశతో ఎదురు చూస్తుంటే అటవీ శాఖ అధికారులు మాత్రం లేనిపోని ఆంక్షలు మా ఆశలపై నీళ్లు చల్లుతున్నారని తమ గోడును విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యేత నిబంధనలు పాటిస్తు అటవీ మార్గంలో వ్యాపారాలు చేసుకోవాలని, అటవీ శాఖ అధికారులతో మాట్లాడి అనుమతులు ఇప్పిస్తామని హామి ఇచ్చారు. అడవికి, అడవి జంతువులకు ఇబ్బంది కలగకుండా కాలినడక వెళ్లే భక్తులకు సహకరిస్తు వ్యాపారాలు చేసుకోవాలని, అధైర్యపడకండి అండగా ఉంటానని హామి ఇవ్వడంతో చెంచులు సంతోషం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యే బుడ్డాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఎస్పీని కలిసిన టిడిపి జిల్లా నాయకులు,ఎమ్మెల్యేలు



ఎస్పీకి పుష్పగుచ్చం అందచేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పాల కుర్తి తిక్కారెడ్డి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విక్రాంత్ పాటిల్ ఐపిఎస్‌ను సోమవారం ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. తెదేపా జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డితో పాటు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,ఆదోని మాజీ ఎమ్మెల్యే కె మీనాక్షినాయుడు, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ డి విష్ణువర్ధన్‌రెడ్డి,నాయకులు బేత క్రిష్ణ,వేమన్నగౌడ్ తదితరులు కలిసి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్‌ను కలిసిన జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ సోమవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపిఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అంద చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇద్దరు చర్చించారు.



కర్నూలు రేంజ్ డిఐజి ప్రవీణ్‌కు పూలమొక్కను అందచేస్తున్న ఎస్పీ

# వీర హనుమంతరాయుడుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని



జ్ఞాపికను అందుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కాటసారి రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు,మేజర్ న్యూస్ :** కల్లూరు అర్బన్‌లోని శ్రీశ్రీశ్రీ గోడల వీర హనుమంతరాయుడుని వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. శ్రీ గోడల హనుమంతరాయుడు స్వామి దేవాలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ఆలయ నిర్వాహకులు, నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

# వ్యక్తిపై దాడి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:**

కొలిమిగుండ్ల మండలంలోని ఎర్రగుడి గ్రామంలో పాత కక్షలు మనస్సులో పెట్టుకొని దూదేకుల బాలయ్య అను వ్యక్తిపై దస్తగిరి బాబు, కులాయి స్వామి, మహేంద్ర అను వ్యక్తులు దూదేకుల బాలయ్య ఇంటిలోకి ప్రవేశించి కట్టెలతో దాడి చేసి కొట్టారని దూదేకుల బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పై ముగ్గురిపై కొలిమిగుండ్ల సి.ఐ రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.